బీఆర్ఎస్ లీగల్ సెల్ కమిటీ ఎన్నిక

హనుమకొండ, మే 2 : హనుమకొండ, వరంగల్ జిల్లా బీఆర్ఎస్ లీగల్ సెల్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రాల వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీరాం కిరణ్‌కుమార్, నాయిని రవి, వసంత్ యాదవ్, వేణు పటేల్, ఎంకే అంబేద్కర్, అంజయ్య గౌడ్, అబ్దుల్ నబీ, ప్రధాన కార్యదర్శిగా శివరాజ్, కోశాధికారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా బస్వరాజు, శ్రీరామ్ నాయక్, మహేశ్‌పటేల్, నవీన్ కుమార్, రాంప్రసాద్, అరుణ, కమిటీ సభ్యులుగా సమ్మిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, సంపత్, జాషువా, ఉషా, రాజు, చాంద్‌పాషా, మల్లేశం ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా సహోదర్ రెడ్డి, జనార్దన్ గౌడ్, గణేశ్, శ్యామ్ సుందర్‌రావు, సోమేశ్వర్‌రావు, బాలకిషన్‌రావు, రంజిత్, భద్రయ్య, శ్రీనివాస్‌రావును ఎన్నుకున్నారు.

'అరూరి రమేశ్ భూ కబ్జాదారుడు'

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2 : అరూరి రమేశ్ భూ కబ్జాదారుడని, ఈ విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని, అయినా తన అన్న మందకృష్ణ మాదిగ అరూరికి ఎందుకు మద్దతు ఇస్తున్నాడో తెలువదని మంద కృష్ణ సోదరుడు మంద కొర్నేలు అన్నారు. గురువారం నయీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరూరి రమేశ్ హంటర్ రోడ్‌లో విశాల్ మార్ట్ దగ్గర ఉన్న స్థలాన్ని ఆక్రమించుకున్నాడని, ప్రజలను నిలదీస్తే అరిగోస పెట్టిండని, నిలదీస్తే కేసులు పెట్టిండని, అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. మళ్లీ ఏ మొఖం పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున నిలబడ్డావని ప్రశ్నించారు. మరీ ఈ భూ కబ్జాదారుడికి ఏ విధంగా టికెట్ ఇచ్చారో బీజేపీకే తెలువాలన్నారు. ప్రజల భూములను మింగిన అరూరికి ఓటేద్దామా? ప్రజలు ఒకసారి ఆలోచించాలని కోరారు.

విజేతలకు ప్రసంసా పత్రాలను అందజేస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మెప్మా సిబ్బంది బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు

■ ఓటర్లను చైతన్యం చేయాలి ■ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

వరంగల్, మే 2 : మెప్మా సిబ్బంది బల్దియా బ్రాండ్ అంబాసిడర్లని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. గురువారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో ఓటు హక్కు ప్రాధాన్యంపై స్వీప్ ఆధ్వర్యంలో ఆర్పీ, సీవో, మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన మెహందీ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకపోవడంలో మెప్మా సిబ్బంది ముందు వరుసలో ఉంటారన్నారు. మరో 11 రోజుల్లో ఎంపీ ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, కార్యదర్శి విజయలక్ష్మి, సీడీపీవో విశ్వజ, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్, టీఎంసీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీగా అనితారెడ్డి

హనుమకొండ, మే 2 : ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీగా డాక్టర్ అనితారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ ఫౌండర్, చైర్మన్ సాయి రమేశ్, నేషనల్ అడ్మిన్ చైర్మన్ రామానుజస్వామి తెలిపారు. ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ లెవల్ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. నేషనల్ జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేసినందుకు సాయి రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

6 నుంచి డిగ్రీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మే 2 : కేయూ పరిధిలోని బీఏ, బీఏ(ఎల్), బీబీఏ, బీకాం, బీఎస్సీ 2, 4, 6వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి నర్సింహాచారి తెలిపారు. 7వ తేదీ నుంచి నాలుగో సెమిస్టర్ పరీక్షలు, ఆరో సెమిస్టర్ పరీక్షలు 6వ తేదీ నుంచి బీసీఏ 2వ సెమిస్టర్, 4వ సెమిస్టర్ పరీక్షలు, 15వ తేదీ నుంచి 6వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని, బీ-వొకేషనల్-2వ సెమిస్టర్ పరీక్షలు 8న, నాలుగో, ఆరో సెమిస్టర్, బీహెచ్‌ఎం అండ్ సీటీ-2వ సెమిస్టర్ పరీక్షలు, పీడీసీ 1,2 ఇయర్ పరీక్షలు 8న నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంపీ అభ్యర్థులు ఖర్చు వివరాలు అందజేయాలి

ఖిలావరంగల్, మే 2: ఎంపీ అభ్యర్థులు ఖర్చు వివరాలను అందజేయాలని కేంద్ర ఎన్నికల పరిశీలకుడు ఏ దిలిబన్, ధీరజ్ సింగా అన్నారు. గురువారం వరంగల్ కలెక్టరేట్‌లో అభ్యర్థుల వ్యయ సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. 32 మంది మాత్రమే రిజిస్టర్లు సమర్పించారన్నారు. హాజరు కాని పది మంది అభ్యర్థులకు నోటీసులు అందజేస్తామన్నారు. ఈ నెల 6, 10న రెండో, మూడో దఫా పరిశీలనకు ఎన్నికల ఖర్చుల రిజిస్టర్లు తీసుకొని రావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★రూ. 1 లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టువారు సంప్రదించండి. మాది వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లు వ్యాపారం. వరంగల్, హన్మకొండ, భాజపేట, స్టేషన్ ఘన్‌పూర్‌లో షాప్స్ ఏర్పాటు కొరకు ఇన్వెస్టర్లు లేదా పార్ట్‌నర్స్ సంప్ర: నెలకు 15 నుండి 45 వేలు వరకు ఉంటుంది. సెల్: 8143909459.
NTW-000

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

నిబంధనలు పకడ్బందీగా అమలు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఆర్వో ప్రావీణ్య, చిత్రంలో సీపీ, అధికారులు

- పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు
- డబ్బు, మద్యం రవాణా నియంత్రణకు తనిఖీలు
- ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం
- వరంగల్ ఎంపీ నియోజకవర్గం ఆర్వో ప్రావీణ్య

ఖిలావరంగల్, మే 2: వరంగల్ ఎంపీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఆర్వో పీ ప్రావీణ్య అన్నారు. కేంద్ర సీనియర్ ఎన్నికల కమిషనర్ గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, ప్రావీణ్య, సీపీ అంబర్ కిశోర్‌ఝా, పోలీసు పరిశీలకుడు నవీన్ సైని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్స్ పంపిణీ చేశామన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలతోపాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. అదనంగా ఈసీఐ నుంచి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్ఎల్‌సీ నిర్వహిస్తున్నామన్నారు. సీ-విజిల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించామన్నారు. సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. నవీన్ సైని మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్ఎస్‌టీ బృందాలు అలర్ట్‌గా ఉంటున్నాయన్నారు.

5కే రన్‌ను విజయవంతం చేయాలి

ఓటరు చైతన్యంపై ఈ నెల 5న నిర్వహించనున్న 5కే రన్‌ను జయప్రదం చేయాలని ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో ఆమె 5కే రన్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 5న ఉదయం 6 గంటలకు హనుమకొండ జేఎన్ స్టేడియం నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు రన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రన్‌లో యువత, మహిళలు, విద్యార్థులు, అధికారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఫిర్యాదుల కోసం నేరుగా సంప్రదించొచ్చు

వరంగల్ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సలహాలు, సూచనల కోసం ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు నేరుగా లేదా ఫోన్ ద్వారా ఎన్నికల అబ్జర్వర్‌ను సంప్రదించొచ్చని ప్రావీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల సాధారణ పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్‌ను నేరుగా కలిసి ఫిర్యాదు చేసేందుకు ఎన్ఐటీలోని అబ్దుల్ కలాం గెస్ట్‌హౌస్ నంబర్ కే7లో ప్రతి రోజు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య కలువొచ్చని లేదా 8247524267 నంబర్‌లో కూడా సంప్రదించొచ్చని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

పరకాల, మే 2 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలింగ్‌లో పాల్గొనాలన్నారు. ఓటింగ్ శాతం పట్టణ ప్రాంతాల్లో తక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, ఏసీపీ కిశోర్ కుమార్, ఎంపీడీవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరులో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రం, సింగరాజుపల్లిలో ఓటు హక్కు వినియోగంపై ఎంపీవో రంగాచారి అవగాహన కల్పించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కుప్రాముఖ్యతపై అవగాహన

హనుమకొండ : ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు స్వీప్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని మెప్మా ప్రాజెక్టు అధికారి భద్రు తెలిపారు. బాలసముద్రంలోని అడ్వకేట్స్ కాలనీ సిరి అపార్ట్‌మెంట్‌లో ఓటు హక్కు వినియోగంపై మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ తీశారు.

పరకాల : ఓటరు అవగాహన ర్యాలీ తీస్తున్న అధికారులు, సిబ్బంది

అదృశ్యమైన యువకుడి గుర్తింపు

హసన్‌పర్తి, మే 2: పోలీసులు అదృశ్యమైన యువకుడిని గుర్తించి అతడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత నెల 29న మండలానికి చెందిన శ్యామ్‌రాం ప్రశాంత్‌కుమార్‌ను ఓ వివాదంలో పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మరుసటి రోజు రాత్రి అతడు సూసైడ్ నోట్ రాసి ఇంట్లో నుంచి అదృశ్యమయ్యాడు. యువకుడి భార్య మాధవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. ప్రశాంత్‌కుమార్‌ను పోలీసులు పట్టుకొని గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ సురేశ్, ఎస్సైలు అశోక్‌కుమార్, సురేశ్‌కు కటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

దామెర, మే 2: మండలంలోని ఓగ్లాపురం శివారులోని డిస్నీల్యాండ్ స్కూల్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఇచ్చే రెండో విడుత శిక్షణను కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం పరిశీలించారు. డిప్యూటీ కలెక్టర్ శంకర్ కుమార్, తహసీల్దార్లు భాస్కర్, రియాజుద్దీన్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : డీఏవో ఉషాదయాళ్

సంగెం, మే 2 : నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ హెచ్చరించారు. మొండ్రాయి, తిమ్మాపురం, పల్లార్‌గూడ, ఎల్గార్‌రంగంపేట గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎరువులను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సారంగం, సీహెచ్ కృష్ణారెడ్డి, ఏవో చట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు 'రైజ్ వన్' సద్వినియోగం చేసుకోవాలి

సుబేదారి, మే 2 : విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కోసం నాబార్డు ప్రవేశపెట్టిన ఆధునాతన ప్లాట్‌ఫాం రైజ్ వన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పిలునిచ్చారు. నాబార్డు, విదేశీ వ్యవసాయ అధికారుల బృందం గురువారం హనుమకొండలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో చైర్మన్ రవీందర్‌రావు, బ్యాంకు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్ రైజ్ వన్ టెస్కాబ్, రాబో బ్యాంకు ద్వారా పీఏసీఎస్‌లు రైతులకు కావాల్సిన సాగు ముడి సరుకులను విక్రయిస్తున్నాయన్నారు. సమావేశంలో నాబార్డు సీజీఎం మణికుమార్, డీజీఎం మోహన్ రాజ్, జీఎం సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముస్లింల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తా

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రాయపర్తి, మే 2: పాలకుర్తి నియోజకవర్గంలోని ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని మసీద్-ఏ-నూర్ సదర్‌సాహెబ్ మహ్మద్ హుస్సేన్, మసీద్-ఏ-ఆలంగీర్ సదర్‌సాహెబ్ మహ్మద్ అమ్జద్‌ఖాన్ సారథ్యంలో రాయపర్తి, కొత్త రాయపర్తికి చెందిన ముస్లింలు ఎమ్మెల్యేను తొర్రూరులోని ఆమె నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు తమ సమస్యలను విన్నవించగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ముస్లింలు రజాక్‌పాషా, యూసూఫ్, సాహెబ్‌హుస్సేన్, ఫెరోజ్‌ఖాన్, మైపాషా, మన్సూర్, షకీల్, మహమూబ్, కమురొద్దీన్, అఫ్రోజ్, వసీం, రియాజ్, హైమద్, ఇమామ్‌సాహెబ్ మహ్మద్ అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రేవంత్ సర్కారు మొండి చేయి

హనుమకొండ, మే 2 : ముస్లింలకు మొండి చేయి చూపుతున్న రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు నయీముద్దీన్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి తన మంత్రి వర్గంలో ముస్లింలకు స్థానం కల్పించలేదన్నారు. రంజాన్ పండగకు తోఫా ఇవ్వలేదని, 376 మసీదుల్లో ఇఫ్తార్ చేయలేదని ఆరోపించారు. ఇమామ్‌లకు ప్రతి నెలా రూ. 10వేలు ఇస్తానని రూ. 5వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ముస్లిం మహిళలకు అందించాల్సిన కుట్టు మిషన్లు మూలనపడి తుప్పు పట్టిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ముస్లింల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఇస్మాయిల్, యాకూబ్, సర్దార్, టైసన్, ఇంతియాజ్, గౌస్, యూసుఫ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకుడు నయీముద్దీన్

ఊతమివ్వని 'ఉపాధి'

- నెల రోజులైనా కూలీలకు అందని డబ్బులు
- అందుబాటులో లేని నీటి వసతి, మెడికల్ కిట్లు, టెంట్లు, గడ్డపారలు
- మహిళలు, పురుషులకు ఒకే కూలి



నల్లబెల్లి పెద్ద చెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

నల్లబెల్లి, మే 2 : గ్రామాల్లో వలసలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం నేడు కూలీల పొట్టనింపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఈజీఎస్ పథకం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నప్పుడు పనులు చేసే ప్రతీ చోట తాగునీటి వసతితోపాటు మెడికల్ కిట్లు, నీడ కోసం టెంట్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేసేవారు. అలాగే, గడ్డపారలు, పారలు, తట్టలకు సైతం కూలీలకు డబ్బులు మంజూరయ్యేవి. నేడు ఉపాధి హామీ పనులు కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకున్న తర్వాత పైన పేర్కొన్న ఏ ఒక్క వసతి కల్పించకపోవడంతో మండుటెండల్లో మగ్గుతూ కనీస వసతులు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు వాపోతున్నారు. అంతేకాకుండా మహిళలు, పురుషులకు ఒకే కూలి చెల్లించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకోవడంపై పురుషులు ఉపాధి పనులు ఎట్టికి చేసినట్లవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, పనుల్లో ఉపయోగించే గడ్డపారను ఒకసారి సాన పెడితే రూ. 100 ఖర్చు అవుతుందని, దీంతో తమకు నష్టం కలుగుతున్నదని చెబుతున్నారు.

నెలరోజులైనా అందని డబ్బులు

ఇదిలా ఉంటే.. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 6,802 జాబ్ కార్డులు ఉన్నాయి. 11,204 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. గత ప్రభుత్వాలు ఒక్కో కూలీకి రూ. 272 చెల్లిస్తే.. నేడు కేంద్రం రూ. 300 చెల్లిస్తున్నది. ఇందులో మూడు మీటర్ల పొడవు, మీటర్ వెడల్పు, అర మీటర్ లోతు తవ్వి మట్టి తరలిస్తేనే ఒక్కో కూలీకి రూ. 300 గిట్టుబాటు అవుతుంది. లేదంటే కూలి డబ్బులు తగ్గిస్తారు. అయినా సరే.. నెల రోజుల నుంచి మండలంలోని కూలీలు ఉపాధి పనులు చేస్తున్నా నేటికీ కేంద్రం చిల్లిగవ్వ కూడా చెల్లించలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి తమకు కూలి డబ్బులు మంజూరు చేయించాలని కూలీలు వేడుకుంటున్నారు.

గడియ రికాం లేదు.. గవ్వ రాకట్లేదు

గడియ రికాం లేకుండా ఉపాధి పనులు చేస్తున్నా చిల్లిగవ్వ రావట్లేదు. నెల రోజులైనా కూలి డబ్బులు మంజూరు కాలేదు. గిట్టయితే మా కుటుంబం ఎట్ల గడుస్తది. మల్లా ఆడ, మగ కూలీలకు ఒకే కూలి ఇస్త మంటుండ్రు. గడ్డపార సాన బెడితే రూ. 100 ఖర్చు అవుతున్నది. ఈ డబ్బులు ఎవరిత్తరు. పని చేసే చోట నీడ లేదు, తట్ట, గడ్డ పారలు ఇత్త లేరు. మందులు లేవు, తాగేందుకు నీళ్లు లేవు. గిట్టయితే ఎట్లామరి. ఎండలో సత్తున్నం. పెద్దసార్లు మా బతుకులను ఆలోసించాలే మరి.

– ఉడుత రాజన్న, ఉపాధి కూలీ, నల్లబెల్లి

కూలి డబ్బుల గురించి పట్టించుకునేటోడే లేడు

మండుటెండలో పనులు చేత్తనం. కట్టమైనా నట్ట మైనా చెమట వడబోసి పని చేత్తనం. రావాల్సిన కూలి డబ్బుల గురించి ఏ ఒక్కరూ పట్టించుకోకపాయె. కుటుంబాలు ఎట్లా గడువాలె. ఎన్నికలొస్తే ఒకన్ని పట్టక ఒకడొత్తడు ఓట్ల కోసం. కూలీలను ఎవ్వరూ పట్టించుకోరు. కేసీఆర్ సార్ ఉన్నప్పుడే మంచిగ ఉండే. అదనకు కూలి డబ్బులు వత్తుండే. గిప్పుడేమో గిట్టయితది. పనైతే చేత్తనం. పెద్దసార్లు మమ్ములను ముంచుతరో.. తేలుస్తారో చూడాలే మరి.

– పిట్టల ఉమ, ఉపాధి కూలీ, నల్లబెల్లి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మోస పూరిత పార్టీలను తరిమి కొట్టాలి

■ కాంగ్రెస్, బీజేపీ తోడుదొంగలు ■ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఖిలావరంగల్, మే 2: అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్న మోసపూరిత కాంగ్రెస్, బీజేపీని తరిమికొట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్‌లోని బొల్లికుంట, గాడిపల్లి, దూకుంట, వసంతపురం, స్తంభంపల్లి, ఆదర్శనగర్‌లో గురువారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో సమీక్షించారు. కాంగ్రెస్, బీజేపీ తోడుదొంగలని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశాల్లో కార్పొరేటర్ గద్దె బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతం సదానందం, నాయకులు కత్తెరపల్లి దామోదర్, తుమ్మ సాగర్‌రెడ్డి, సోల్తి భూమాత, తరగల ప్రసాద్, ఊరుగొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

పోచమ్మమైదాన్, మే 2: ఎంజీఎం ఒకేషనల్ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారా మెడికల్ కోర్సుల్లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈర మహేందర్ తెలిపారు. టెన్త్, ఇంటర్ పాస్/ ఫెయిల్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇందులో డీఎంఎల్‌టీ, డీఎంపీహెచ్ఏ(ఎం), డీవోఏ, డీఎంఎస్ ఓటీ, డీఆర్‌జీఏ, ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్), సీపీఎం, ఈటీ కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు.

సుధీర్‌కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

గిర్మాజీపేట, మే 2: కారు గుర్తుకు ఓటువేసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. 29వ డివిజన్‌లో గురువారం వారు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, రాచర్ల రాము, తాళ్లపల్లి రమేశ్, పూజారి కుమారస్వామి, గట్టు చందు, సూరం గోపి, పూజారి సారంగపాణి, బత్తుల వెంకటేశ్వర్లు, భీమరాజు, మైదం కరుణాకర్, ఎండీ జావిద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ నిందితుడి రిమాండ్

ఖిలావరంగల్, మే 2: ద్విచక్ర వాహనాల చోరీ నిందితుడిని గురువారం మిల్స్ కాలనీ పోలీసుల